APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 01 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 270 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

2 లో..



సమ్మెకు సమయం కాదిది!

2 లో..

# మామూలు మారుతరా?



- ఏకపక్షంగా ఉంటే భవిష్యత్‌కు ప్రమాదమే!
- కేసీఆర్ వార్నింగ్‌తో పోలీసు అధికారుల్లో అంతర్మథనం!
- కేసీఆర్ వార్నింగ్‌తో ఆలోచనలో పడ్డ పోలీసులు
- మనకెందుకు? మన డ్యూటీ మనం చేద్దామనే భావన!
- కేసీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసు వర్గాల్లో చర్చ

**ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :**

రాష్ట్రవ్యాప్తంగా ఏడాదిన్నరగా ఏకపక్షంగా వ్యవహ రిస్తూ కాంగ్రెస్ నేతలు చెప్పినట్టు నడుచుకుంటున్న పోలీసుల్లో కేసీఆర్ ఇచ్చిన ఒక్క వార్నింగ్‌తో అంత ర్మథనం మొదలైంది నీతి,న్యాయంలేకుండా అన్యాయమో అక్రమమో చూడకుండా ఇష్టారీతిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలపై కేసులు బుక్ చేస్తే రాబోయే రోజుల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయని పరోక్షంగా కేసీఆర్ హెచ్చరించడంతో పోలీసులు ఆలోచనలో పడ్డారు. ఎల్కతుర్తి మహాసభలో కేసీఆర్ మాట్లాడుతూ ఒక్కమాట పోలీసు మిత్రులకు మనవి చేస్తున్నా ప్రజాస్వామ్యంలో ప్రజలకు అడిగే హక్కు ఉంటది. ప్రజలు అడుగుతారు. అడిగే హక్కును సోషల్ మీడియాలో కూడా కాలరాస్తున్నారు. ప్రశ్నించినవారిపై కేసులు, వాళ్లను పట్టుకొనిపోవుడు. పోలీసు సోదరులను అడుగున్నా! మీరెందుకు దునుకులాడుతన్నరు? మీకేం అక్కరొచ్చింది? ఈ రాత్రి మీరు మీ డైరీల్లో రాసుకోండి. మళ్ళా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. దానిని ఆపడం ఎవరితరం కాదు. మీకుతెల్వదా? మీరు చదువుకోలేదా? ప్రజాస్వామ్యంలో అడిగేహక్కులేదా? మీరెందుకు కేసులు పెడుతున్నరు? రేపు మీరెందుకు బలవుతరు? మీకు రాజకీయాలెందుకు? మీ డ్యూటీ మీరు చెయ్యండి. బీఆర్ఎస్ ఎప్పుడూ శాసనాన్ని ఉల్లంఘించదు.చట్టాలను ఉల్లంఘించమని లక్షలాది జన సమూహం ఎదుట అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న కొందరు పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. పదేండ్లపాటు శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా పాలన సాగించిన కేసీఆర్ అంతటి వ్యక్తే.. స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడంతో కొందరిలో మార్పు మొదలైంది. కేసీఆర్ చెప్పిన ఆ మాటలను ఎంతోమంది తమ వాట్సాప్ స్టేటస్‌లుగా పెట్టుకోవడంతో ఆయన చెప్పిన అంశం ప్రజల్లోకి బాగా వెల్లింది. దీంతో మనకెందుకు? మన డ్యూటీ మనం చేసుకుందాం! ఇకనుంచి ఏదైనా చట్టపరంగానే చేద్దాంఅంటూ పలువురు పోలీసులు మాట్లాడుకుంటున్నారు. డిపార్ట్‌మెంట్‌లో కొందరు అధికారులు అతిచేయడం వల్లనే ఇట్లాంటి వార్నింగ్‌లు వినాల్సి వస్తున్నదని కొందరు సిన్సియర్ ఆఫీసర్లు చెప్తున్నారు. మొత్తానికి

మిగతా 4వ పేజీలో..





## సింహాచలం అప్పన్న సన్నిధిలో అపశృతి

- గోడకూలి ఏడుగురు భక్తులు మృతి
- నిజరూప దర్శనం కోసం వచ్చి మృత్యువాత
- భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం
- సహాయక చర్యలను పర్యవేక్షించిన మంత్రులు
- సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి
- మృతులకు 2లక్షల పరిహారం ప్రకటించిన కేంద్రం

**విశాఖపట్నం- నీలగిరివార్త :**

సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది.ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలయ్యాయి. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న

మిగతా 4వ పేజీలో..




## కేంద్రం.. కులగణన!

- వచ్చే జనాభా లెక్కలతోపాటు నిర్వహణ
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- సరిహద్దులో పరిస్థితులు, ఇతరత్రా అంశాలపై మంత్రుల బృందం చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు

మిగతా 4వ పేజీలో..

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

- మళ్లీ మమ్ములనే విలన్ అంటావా
- ఏం చేస్తున్నామో.. చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
- కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త :**



భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు.ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని

మిగతా 4వ పేజీలో..



## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు!

- విబజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్
- విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ,

మిగతా 4వ పేజీలో..

## చిట్టితల్లులే గట్టిగ చదివిండ్లు!

### టెన్త్ ఫలితాల్లో అమ్మాయిలే టాప్

- 94.26 శాతంతో బాలికల పైచేయి
- మొత్తం 92.78 శాతం మంది ఉత్తీర్ణత
- మహబూబాబాద్ ఫస్ట్.. వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్- నీలగిరివార్త :**



తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగావిద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు.ఇందుకోసం సబ్జెక్టుకు రూ. 500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది

మిగతా 4వ పేజీలో..



## టీజీపీఎస్సీకి షాక్!

- సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం
- టిజిపిఎస్సీ పిటీషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

2 లో..




## ప్రధాని మోడీ రష్యా పర్యటన రద్దు

- విక్టరీ వేడుకల్లో పాల్గొనడం లేదని వెల్లడి
- భారత్ - పాక్ పరిస్థితుల నేపథ్యంలో టూర్ క్యాన్సిల్

## దేశం గర్వించేలా అమరావతి నిర్మాణం

- అత్యుత్తమ రాజధానిగా నిలిచేలా అమరావతి
- మోడీ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి
- పార్టీ శ్రేణులతో టెలి కాన్ఫరెన్స్‌లో బాబు

**అమరావతి- నీలగిరివార్త :**



రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా, దేశం గర్వించేలా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం కానుందని అన్నారు. ప్రధాని మోడీ సమక్షంలో 2న జరిగే అమరావతి పనుల పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో తరలిరావాని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్‌స్థాయి నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. రూ.49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. వీటితో పాటు- వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐపీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ.57,962 కోట్ల మేర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయి. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుందని అన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చన్నారు.. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాజధాని రైతుల

మిగతా 4వ పేజీలో..

## కాళేశ్వరంపై విమర్శలు మానండి

- నిరుపయోగ ప్రాజెక్టుగా చిత్రీకరణ తగదు
- ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి

**నిజామాబాద్- నీలగిరివార్త :**



తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించిందని, కానీ కాంగ్రెస్ పాలకులు దీనిని విఫల ప్రాజెక్టుగా చూపాలని చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ద్వారా మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగిందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్ల దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగు నీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమ న్నారు. అందులో

మిగతా 4వ పేజీలో..




## డిగ్రీలు వస్తున్నా... స్కిల్స్ మాత్రం నిల్

- అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం
- న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి

2 లో..





## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

- అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి

# ప్రధాని మోడీ రష్యా పర్యటన రద్దు

**విక్టరీ వేడుకల్లో పాల్గొనడం లేదని వెల్లడి**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ప్రధానమంత్రి మోదీ రష్యా పర్యటన రద్దయ్యింది. మే నెలలో రష్యా నిర్వహించనున్న విక్టరీ డే వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనడం లేదని వెల్లడైంది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రకటించింది. భారత్–పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ మాస్కో పర్యటనకు మోదీ వెళ్లడం లేదని తెలుస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా విక్టరీ డేపేరుతో రష్యా ఏటా వేడుకలు జరుపుతుంది. మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో మే 9న భారీ స్థాయిలో సైనిక కవాతు నిర్వహిస్తారు. 80వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మిత్ర దేశాధినేతలను పుతిన్ (÷ఎశెపస షష) ఆహ్వానించారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి మోదీకి ఆహ్వానం అందింది. ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు– చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

**టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ**

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో గ్రూప్–1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ–వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

# ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

**ధీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం**

**శ్రీనగర్- నీలగిరివార్త :** జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్‌కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ–బుధ వారాల్లో నౌషేరా, సుందర్‌బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ సైనికులు వేగంగా స్పందించి ధీటుగా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ – పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి. ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎలోవోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రులు భారత్‌తో పాటు– దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లం ఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

# సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

**అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి**



**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణా రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్‌గా నియమించింది.రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేారు. 2021నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగు తున్న రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.

# కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న బలగాలు

**జాతీయ జెండా ఎగురేసిన జవాన్లు**

**ములుగు- నీలగిరివార్త :** తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్టల్లో మావోయిస్టు నేతలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 9వ రోజుకు చేరుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కర్రెగుట్టలను భద్రతా బలగాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. కర్రెగుట్టపై పూర్తి పట్టును సాధించడంతో ఆపరేషన్ కగార్ సక్సెస్ అయింది. 10 వేలకు పైగా సాయుధ బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. వేల అడుగుల ఎత్తులోని కర్రెగుట్టల్లో శిఖరం వరకు చేరుకున్న బలగాలు బుధవారం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ కనిపించాయి. సీఆర్‌పీఎఫ్ నేతృత్వంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డీఆర్‌జీ, బస్తర్ ఫైటర్స్, కోబ్రా బలగాలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సరిహద్దులోని కొత్తపల్లి నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని పూజారికాంకేరు, నంబి, గల్గం, నడిపల్లి ల్లో పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపడుతున్నాయి. ఈ ఆపరేషన్ నేరుగా ఐబీ చీఫ్ రాయపూర్ నుంచి పర్యవేక్షించారు. ఇప్పటికే కర్రెగుట్టను పోలీసు భద్రతా బలగాలు అష్టదిగ్బంధనం చేసి ఆ ఏరియాల్లో మావోయిస్టులు అమర్చిన 150కు పైగా ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఆపరేషన్‌తో పాత టీమ్ ను వెనక్కి రప్పించి.. రంగంలోకి కొత్త టీమ్ పంపిస్తున్నారు.



# సమ్మెకు సమయం కాదిది!

- సమస్యలపై కలిసి చర్చించుకుందాం
- రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఆర్టీసీ సమ్మె నోటిసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని.. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని.. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, ఆర్టీసీ పరిరక్షణ అంశాలపై కట్టుబడి ఉన్నామని అన్నారు. గత పదేళ్ళలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సమ్మెపై ఇప్పటివరకు శాఖ మంత్రిగా తనను ఎవరూ కలవలేదని.. డైరెక్ట్ గా లేబర్ కమిషన్ ను కలిసి నోటీ–స్ అందజేశారని అన్నారు. ఉద్యమకారుడిగా తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని.. ఆర్టీసీ కార్మికులతో సమాలోచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు పొన్నం ప్రభాకర్. సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని...ఆర్టీసీ రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని.. వాటిని కూర్చొని మాట్లాడుకుంటామని అన్నారు.

# వారు మాట్లాడాలి..





ఆపరేషన్ కాగార్ నిలిపివేయాలని చర్చలకు ఊతం ఇవ్వాలని హక్కుల సంఘం నేతల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి మాజీ హోం మంత్రి జానారెడ్డితో ఇప్పటికే చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్కతో ప్రజాభవన్ వేదిక భారత్ బచావో సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య తదితరులు భేటీ అయ్యారు. ఆపరేషన్ కాగార్ పై సీతక్క స్పందించడం మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలి అని, ఆదివాసీలకు రక్షణ లేకుండా పోయింది అని చెప్పుకొచ్చారు. పరిపాలన విషయంలో ముఖ్యమంత్రికి అత్యంత సమీప నేత విశ్వసనీయ వ్యక్తులలో ఒకరు దుద్దిల శ్రీధర్ బాబు ఉండటం కనిపిస్తుంది. మావోయిస్టుల సమస్య పై మంత్రి శ్రీధర్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ లాంటి నేతలు మాట్లాడాల్సిన పరిస్థితి లేకపోలేదనే మాటలు ఇప్పుడు కోల్ బెల్ట్ వ్యాప్తంగా స్పష్టంగా వినిపిస్తున్నాయి. రెండు దశాబ్దాల క్రితం మావోయిస్టులచే హత్యకు గురైన (మంథని) దుద్దిల్ల శ్రీపాద రావు, (సిర్పూర్) పాల్వాయి పురుషోత్తం రావు, (మహబూబ్ నగర్) చట్టం నర్సిరెడ్డి వంటి ప్రజాప్రతినిధుల వారసులు శ్రీధర్ బాబు, పాల్వాయి హరీష్, డీకే అరుణలు కావడం తండ్రిని కోల్పోయిన బిడ్డలుగా బాధితులుగా మాత్రమే కాదు ముగ్గురు ప్రజాప్రతినిధులు కావడం వారిపై మరింత బాధ్యతను పెంచిందని చెప్పవచ్చు. నక్సలైట్ల చేతిలో హత్యలకు గురైన సామాన్య వ్యక్తులు లేదా ప్రజాప్రతినిధులు పై తీవ్రమైన ఆరోపణలు ఉన్న విషయం తెలుగు రాష్ట్రాల్లో తెలియని వ్యక్తులు లేరు. బాధిత కుటుంబాలకు చెందిన వ్యక్తులు సమాజంలో రాజకీయ బలవంతులైన నేపథ్యంలో నక్సలిజం మూలాలైనా అసమానతలు, పేదరికం, నిరుద్యోగం సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావలసిన అవసరం ఉంది. అధికారంలో ఉన్న నాయకుల తల్లిదండ్రుల త్యాగాలకు సంబంధించి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించినంత మాత్రాన వారి త్యాగాలను ప్రజలు గుర్తించారు అనేది చరిత్ర చెబుతున్న సత్యం. నక్సలిజం తుడిచిపెట్టుకు పోవాలంటే ముందుగా పేదరికం నిర్మూలనకు నేతలు పాటుపడాల్సిన అవసరం ఉండటం, అధికారం, అవకాశం ఉన్న నాయకులు ముందుకు రావడం పట్ల చరిత్రలో ప్రత్యేక స్థానం సొంతం చేసుకుంటారని అనడంలో సందేహం అక్కర్లేదు అనిపిస్తుంది. ఇప్పటికైనా ముగ్గురు ప్రజాప్రతినిధులకు మాట్లాడే అవకాశాలు పెద్దలు కల్పించాలి, ముగ్గురు మౌనం విడి కరువుతో కొట్టుమిట్టాడుతున్న ప్రాంతాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరేందుకు ఇదే అరుదైన సందర్భంగా భావించి పేదరికం నిర్మూలనకు పాటుపడాలనీ కోరుతున్నారు ప్రజలు. నక్సలిజం నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం వెచిస్తున్న నిధులు తీసుకుంటున్న కఠిన నిర్ణయాలలో కరువు ప్రాంతాల్లో విప్లవాత్మక నిర్ణయాలకు నాంది పలుకుతూ ప్రత్యేక నిధులు కేటాయించలని బాధిత నేతలు బాధ్యతతో ముందుకు వస్తారని ఆశిద్దాం అభ్యర్థిద్దాం.

\- జర్నలిస్ట్
అనిల్ భగత్..

# డిగ్రీలు వస్తున్నా.. స్కిల్స్ మాత్రం నిల్

**న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్- నీలగిరివార్త :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుధవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీ÷–న్ ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ– శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు– చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందన మాట్లాడుతూ స్కిల్ - ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచుతమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు– చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళ్ళు న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాక్ అధికారులు పాల్గొన్నారు.

# సింహాచలం అప్పన్న సన్నిధిలో అపశృతి

మొదటి పేజీ తరువాయి

హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలించారు.

**ప్రాణం తీసిన గోడ..**

అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రసాదం స్కీం కింద గోడ నిర్మించారు. ఆ గోడ పక్కనుంచే రూ. 300 టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల వేళ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ సమయంలో క్యూలైన్‌లో ఉన్న భకులపై గోడ పడింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

**ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్ర్భాంతి**

సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని వెల్లడించారు. కాగా, ఏపీ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. జరిగిన సంఘటనపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేస్తూ 78 గంటల్లో నివేదిక ఇవ్వాలని విచారణకు ఆదేశించారు.

# కేంద్రం.. కులగణన!

మొదటి పేజీ తరువాయి

సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్–పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

# తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు!

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది. డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు–, తెలంగాణలో 119 సీట్లు– ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ఎన్నికల సంఘం తమ స్థానాన్ని సమర్థించుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం, 2026 తర్వాత జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని వారు వాదించారు. అంతకుముందు సీట్ల పెంపు కోసం రాజ్యాంగ సవరణ అవసరమని, ఇది సంక్లిష్టమైన ప్రక్రియ అని పేర్కొన్నారు.

# తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు–న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

# దేశం గర్వించేలా అమరావతి నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

పోరాటానికి ఫలితం లభించింది. ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ ముందుకు సాగుతాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5వేల కోట్లు– పెట్టుబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని కూడా చంద్రబాబు నేతలకు తెలిపారు. సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వెళ్దామనుకుంటే.. భక్తుల దర్శనాలకు అంతరాయం ఏర్పడు తుందనే అమరావతి నుంచి సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని కేవలం ఈ ఘటనకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు నేతలతో అన్నారు. అలాగే, క్యాడర్‌ని నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ నేతలకు సూచించారు. ప్రభుత్వానికి సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా మూడు పార్టీల నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించనున్నట్లు– సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కష్టపడే కార్యకర్తలను గుర్తించేందుకు నామినే–టెడ్ పదవులు భర్తీ చేసుకున్నామన్నారు. మహానాడు కడపలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏ ఎన్నిక జరిగినా ఎన్డీయే గెలవాలని నేతలకు సూచించారు.

# మామలు మారుతరా?

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వస్తున్నదని భావిస్తున్న కొందరు పోలీసులు ఏకపక్షంగా ఉంటే భవిష్యత్‌ను నాశనం చేసుకోవడమేనని ధోరణికి వచ్చారు.ఒక పార్టీకే సపోర్ట్ చేస్తే నాన్‌ఫోకల్‌లోనే ఉండాల్సి రావొచ్చని భయపడుతున్నారు. ఎల్కతుర్తి వేదికగా కేసీఆర్ ఇచ్చిన వార్నింగ్‌తో పోలీసుల్లో అంతర్మథనం మొదలైంది.

# కాళేశ్వరంపై విమర్శలు మానండి

మొదటి పేజీ తరువాయి

భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విమర్శకు పదను పెట్టిందని అన్నారు. కాళేశ్వరంపై విమర్శలు మాని ఆ నీటిని ఉపయోగించాలని అన్నారు. ఏవైనా రిపేర్లు ఉంటే చేయాలని అన్నారు. అంతేగాని దానిని నిరుపయోగం చేసి నీటి సమస్యకు కారణం కారాదని అన్నారు.

# చిట్టితల్లులే గట్టిగ చదివిండ్లు!

మొదటి పేజీ తరువాయి

రెండు ప్రైవేటు– పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ–స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ–స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

# మోహన్ బాబుకు సుప్రీం షాక్

**కోడ్ ఉల్లంఘన కేసులో స్టేకు నిరాకరణ**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరపు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## పదో తరగతి ఫలితాలలో సత్తా చాటిన గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు



**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఏప్రిల్ 30 :**
నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో గల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో అభినందనియమన్నారు ఉపాధ్యాలు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఎంతో కృషి చేచారాన్నారు జాదవ్ బబ్లూ కు 581 మార్కులు వచ్చినట్లు ఆయన తెలిపారు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

## విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీస్తా

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఏప్రిల్ 30 :**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తానన్ని ఇంపాక్ట్ ట్రైనర్ కుమ్మరి నర్సింలు అన్నారు హైద్రాబాద్ లో ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ స్థాపకుడు గంప నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ ఆది నారాయణ రెడ్డి ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాపు 187 వ బ్యాచ్ విజయ వంతంగా ట్రైనింగ్ ముగిసింది ఇందులో కుమ్మరి నర్సింలు అటెండెన్స్, అసైన్మెంట్లో ఉత్తమ ప్రతిభ కనపరచడంతో గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎన్నో విషయాలను నేర్చుకోవడం జరిగిందన్నారు ఈ విజయానికి సహకారం అందించిన ఇంపాక్ట్ ఆదిగురు టీమ్ డైరక్టర్ ఇంచార్జీలు, కోఆర్డినేటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా జిల్లాలోని సోదరి,సోదరీ మణులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కార్మిక శాఖ ఇన్చార్జి యాదగిరి



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 30:**
మెదక్ జిల్లాలోని నేడు కార్మికుల దినోత్సవ సందర్భంగా జిల్లాలోని కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని జిల్లా కార్మిక శాఖ ఇన్చార్జి యాదగిరి తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న కార్మికులంతా తమ కార్మికుల కార్డు లను రెన్యువల్ చేసుకొని వారు రెన్యువల్ చేసు కోవాలని తెలిపారు. అలాగే జిల్లాలోని కార్మి కులు చాలా సక్రమంగా పనిచేస్తూ జీవనం కొనసాగించుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఆయన అన్నారు. భవన నిర్మాణంలో పనిచేసే టాపీ మేస్త్రీలు,సెంట్రింగ్ మేస్త్రిలు, కార్పెంటర్లు,లేబర్ పని చేసే కార్మికులు,లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. లేబర్ కార్డు రెన్యువల్ కూడా సమయం పూర్తి అయిపోగానే వెంబడే రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు. రెన్యువల్ చేసుకొని వారు ఏదైనా ప్రమాదాలు జరిగితే వారికి ఎలాంటి అర్హతలు ఉండవని వారు తెలిపారు. ఇందులో వ్యవసాయ కూలీలు,రైతులు, షాప్ లో పనిచేసే వారు గాని లేబర్ కార్డుకు అర్హులు కారని వారు దరఖాస్తు చేసుకో కూడదని ఆయన తెలిపారు. లేబర్ కార్డు సద్వినియోగం చేసుకోగానే వారికి సంవత్సరం వరకు అర్హతలు వర్తించవని ఆయన తెలిపారు. సంవత్సరం గడిచిన తర్వాతనే వారి కుటుంబంలోని పెళ్లయిన వారికి లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే అన్ని సంక్షేమ పథకాలు వర్తిస్తాయని ఆయన అన్నారు. లేబర్ కార్డు ఉన్న వారి కుటుంబంలో మగవారు అయితే వారి భార్య అయిన వారి కూతురు అయిన డెలివరీ అయితే 30 వేల రూపాయలు అందిస్తారని తెలిపారు. అలాగే లేబర్ కార్డు గడువులోపు సహజ మరణం మరణిస్తే వారికి 30 వేల రూపాయలు అంత్యక్రియలకు, ఇస్తామని తెలిపారు. అలాగే తర్వాత 1 లక్ష రూపాయలు వారికి లేబర్ స్మైల్ స్కీం ద్వారా వర్తిస్తాయని ఆయన తెలిపారు. యాక్సిడెంట్ బెనిఫిట్ కింద అంత్యక్రియలకు 30 వేల రూపాయలు ఇచ్చి వారికి 6 లక్షల రూపాయలు వస్తాయని ఆయన సూచించారు.

## శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు 3 కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు





**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-**
మే రెండో తారీఖున శుభం కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశంలో పల్గొనున్న ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ , పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్ శెట్కార్ ,వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి , ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావ్ , జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావ్ , ఆగ్రో చైర్మన్ కాసుల బల్ రాజు ,మాజీ శాసన సభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి ,మాజీ శాసనసభ్యులు సయ్యద్ యూసూఫ్ అలీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు , మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీ లు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు మాజీ ఎంపీటీసీలు , సర్పంచులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కామారెడ్డి తెలియజేయడం జరిగింది.

## మాపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు ఎందుకు పంపలేదు, తక్షణమే వారిని పంపాలి

### దాడికి పాల్పడిన వనం సుంకయ్య,వనం నాగమ్మ



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 30:**
మెదక్ పట్టణంలోని 10 వ వార్డులో తేదీ 24-04-2025 నాడు మధ్యాహ్నం 2-30 గంటల సమయంలో వనం సుంకయ్య వ్యక్తుల ఇంటి వద్ద ఉన్న పాలిటెక్నిక్ కళాశాల దగ్గర గల హోటల్ నందు టీ తాగుతుండగా మూకుమ్మడిగా అకస్మాత్తుగా 12 మంది వ్యక్తులు మా వద్దకు వచ్చి అక్కడ ఉన్న బండరాళ్లను చేతులతో తీసుకొని నాపై తీవ్రంగా దాడి చేయగా వనం సుంకయ్య కు కుడి కంటికి,వీపులలో,కడుపులో తీవ్ర గాయాలు కాగా కుడి కన్నుకు చాలా దెబ్బతినగా కంటి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం కుడి కన్ను ఆపరేషన్ చేయించుకోవాలని డాక్టర్లు చెప్పారని దెబ్బలు తగిలిన వనం సుంకయ్య తెలిపారు. బుధవారం రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి కంప్లైంట్ చేయడం జరిగింది. ఇందులో 12 మందిపై కేసు నమోదు కాగా 7 గురు వ్యక్తులను మాత్రమే రిమాండ్ కు పంపారని ఆయన తెలిపారు. ఆ మిగతా 5 మంది వ్యక్తులు బయట తిరుగుతూ గల్లలు ఎగిరేసుకుంటున్నారని ఆయన బాధపడ్డారు. వారివల్ల మాకు ప్రాణ భయం ఉందని ఎప్పటికైనా మా ప్రాణాలకు హానికరం కలగగలదని మా ప్రాణాలకు హానికరం కలగకముందే కేసులు నమోదైన ఏ (1)వన్ వ్యక్తితో పాటు మిగతా నలుగురిని చట్టరీత్యా ప్రకారం వారిని రిమాండ్ కు పంపాలని వారి బాధలను మీడియాతో ఆరోపించుకున్నారు.

## కుటుంబ కలహాలతో వృద్ధురాలు మృతి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు: ఎస్ఐ బొజ్జ మహేష్



**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామానికి చెందిన బండారి విట్టవ్వ కు ఒక కొడుకు ఇద్దరు కూతుర్లు సంతానం, అందరికీ పెళ్లిళ్లు అయ్యి ఎవరిది వారు ఉంటున్నారు ప్రస్తుతం విట్టవ్వ తన కొడుకుతో పాటే తన భర్తతో కలిసి ఒకటే ఇంట్లో ఉంటున్నారు. కానీ గత కొన్ని రోజుల నుండి ఎవరిది వారు వేరుగా వండుకొని తింటున్నారు. గత పది రోజుల క్రితం విట్టవ్వ యొక్క గ్యాస్ సిలిండర్ అయిపోవడంతో అప్పటినుండి తన కొడుకు సిలిండర్ను వాడుకుంటున్నది ఈనెల తేది 29వ తారీకు నాడు ఉదయం విట్టవ్వ తన కొడుకు గ్యాస్ సిలిండర్ పై వంట చేసుకుంటుండగా సాయిలు భార్య అయిన లావణ్య ఎందుకు మా సిలిండర్ పై వండుకుంటున్నావనే విషయంలో గొడవ జరిగింది ఇట్టి గొడవలో వెంటనే విట్టవ్వ భర్త అయినా సాయన్న కల్పించుకొని వారిని విడిపించినాడు ఆ తర్వాత అదే రోజు ఉదయం 11 గంటలకు విట్టవ్వ తన ఇంటి ముందు రక్తపు వాంతులు చేసుకుంటూ కనిపించగా విట్టవ్వ భర్త అయినా సాయన్న ఆమెను ఏమైంది అని అడగగా విట్టవ్వ తను ఇంట్లో ఉన్న బాత్రూంలోని యాసిడ్ తాగినాను అని చెప్పింది దీంతో వెంటనే సాయన్న విట్టవ్వను ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించినాడు అక్కడ నుండి డాక్టర్ల సూచన మేరకు బాన్సువాడ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించింది ఈమె వయసు 63 సంవత్సరాలు. విట్టవ్వ భర్త అయిన సాయన్న తన భార్య మృతి పట్ల అనుమానం వ్యక్తపరుస్తూ తన కొడుకు కొట్టడం వల్ల గాని యాసిడ్ తాగడం వల్ల గాని తన భార్య చనిపోయి ఉండవచ్చు అని ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎల్లారెడ్డి ఎస్ఐ గారైన బి.మహేష్ తెలిపినారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్ ప్రతినిధి నీలగిరి వార్త:**
పేద బడుగు బలహీన వర్గాల సంక్షేం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన బుధవారం తన క్యాంపు కార్యాలయంలో అందించారు. మొత్తం వచ్చిన 14 సీయం ఆర్ ఎఫ్ చెక్కులలో రెండు చెక్కులను ఇక్కడ అందచేసామని మిగతావి వారి నివాసాలకు వెళ్లి అందస్తామని ఆయన తెలిపారు. సీయంఆర్ ఎఫ్ కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసమాని ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమం లో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,ఎం.ఏ షకీల్,ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునిగేల విట్టల్, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,యెల్మెల్వార్ రామ్ కుమార్,సంద నర్సింగ్,షేక్ ఇమ్రాన్,జాఫర్ అహ్మద్,తాజా మాజీ మున్సిపల్ కో.ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్,ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్,నాయకులు బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, సింగిరెడ్డి రామ్ రెడ్డి,దొగ్గలి రాజేశ్వర్, అల్చెట్టి నాగన్న,కొండూరి రవి,మొహమ్మద్ రఫీక్,ఎం.ఏ కయ్యూమ్, నిమ్మల ప్రభాకర్,అశోక్,అతిక్ ఉర్ రహమాన్, అంజద్ ఖాన్, అయాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్‌లో ఘనంగా బసవేశ్వర జయంతి



**ఆదిలాబాద్ ప్రతినిధి నీలగిరి వార్త:**
సమాజంలో కుల వర్గ వర్ణ వివక్షణను రూపుమాపడం కోసం కృషి చేసిన మహానీయుడు మహాత్మ బసవేశ్వరుడని జిల్లా ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో బుధవారం జరిగిన బసవేశ్వర 892వ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాల్గొన్నారు. బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. సమాజంలో స్త్రీ పురుషులిద్దరూ సమానమేనన్న భావనను ప్రజల్లో తీసుకువెళ్లి సమ సమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడారు. సాంఘిక, సాంస్కృతిక సంస్కర్తగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,ఎం.ఏ షకీల్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునిగేల విట్టల్, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,యెల్మెల్వార్ రామ్ కుమార్, సంద నర్సింగ్,షేక్ ఇమ్రాన్,జాఫర్ అహ్మద్,తాజా మాజీ మున్సిపల్ కో.ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, నాయకులు బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, సింగిరెడ్డి రామ్ రెడ్డి, దొగ్గలి రాజేశ్వర్, అల్చెట్టి నాగన్న,కొండూరి రవి, మొహమ్మద్ రఫీక్, ఎం.ఏ కయ్యూమ్,నిమ్మల ప్రభాకర్, అశోక్, అతిక్ ఉర్ రహమాన్, అంజద్ ఖాన్, అయాస్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలపై ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతా




### బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
న్యాయవాదుల సమస్యలపై ఎల్లప్పుడూ ముందుండి పోరాడతానని బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్
బుధవారం నాడు బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్ కామారెడ్డి బార్ అసోసియేషన్ కు సందర్శించారు.
ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్ లో జరిగిన న్యాయవాదుల సమావేశంలో న్యాయవాదులు తమ తమ అభిప్రాయాలు, సమస్యలను, సూచనలు తెలియచేశారు. వెంటనే 41-ఎ సి ఆర్ పిసిని రద్దు చేయాలనీ, న్యాయవాదుల అందరికి హెల్త్ కార్డులు వెంటనే జారీ చేసే విదంగా చర్య తీసుకోవాలి. ఆసుపత్రులలో అన్ని వ్యాదులకు హెల్త్ కార్డు ఉపయోగపడే విదంగా ఉండాలన్నారు. మరణించిన న్యాయవాదులకు డెత్ బెనిఫిట్స్ 10 లక్షలకు పెంచాలని,మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ యాక్ట్ కేసులలో లిమిటేషన్ తీసే పిటిషన్ సుప్రీమ్ కోర్ట్ లో పెండింగ్ వుంది కావున వెంటనే లిమిటేషన్ ని రద్దు చేసే విదంగా మీరు చర్య తీసుకోవాలని న్యాయవాదులు కోరారు. అలాగే నూతన న్యాయస్థానముల సముదాయమును వెంటనే ప్రారంభించాలని కోరారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని మీ వంతు కృషి చేసి పై సమస్యలు ను పరిష్కరించాలని బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద రమేష్, ప్రధాన కార్యదర్శి బండారి సురేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు క్యాతం సిద్దిరాములు,దేవరాజ్ గౌడ్,గజ్జెల బిక్షపతి,గోవింద్ రావ్,జయప్రకాశ్, జోగుల గంగాధర్,శ్రీను, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పలు వివాహాది శుభాకార్యాలకు హాజరైన శాసనసభ్యులు మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పలు వివాహాది శుభ కార్యక్రమాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినశాసనసభ్యులు మదన్ మోహన్ .

## పలు కార్యక్రమాలకు హాజరైన వెల్లుట్ల సంతోష్ కుమార్





**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో పలు శుభకార్యాలకు హాజరైన కాంగ్రెస్ యువ నాయకులు సంతోష్ కుమార్ ఈ కార్యక్రమంలో వైశ్య రాష్ట్ర యువ నాయకులు కొండ శైలేందరు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం




**ఆదిలాబాద్ ప్రతినిధి నీలగిరి వార్త:**
ఉగ్ర వాదాన్నికూకటి వేళ్లతో పెకిలించి వేయాలని ఉక్కుపాదంతో అణచి వేయాలని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పహల్గామ్ లో ఉగ్రవాద దాడికి నిరసనగా బుధవారం తన క్యాంపు ఆఫీస్ బయట ఉగ్రవాద దిష్టిబొమ్మను దహనం చేసారు. పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారుఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా ప్రమాదమేనని దాన్ని పూర్తిగా అంతమొందించాలన్నారు. ఇందుకు కేంద్రం తీసుకునే చర్యలకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతునిస్తుందని తమ అగ్రనేత రాహల్ గాంధీ చెప్పడాన్ని గుర్తు చేసారు. దాడిలో మృతి చెందిన వారికి ఘన నివాళ్లు అర్పిస్తున్నామన్నారు. వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఈ మీడియా సమావేశంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, ఎం.ఏ షకీల్,ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునిగేల విట్టల్, తాజా మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,యెల్మెల్వార్ రామ్ కుమార్, సంద నర్సింగ్,షేక్ ఇమ్రాన్,జాఫర్ అహ్మద్,తాజా మాజీ మున్సిపల్ కో.ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్ కుమార్, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, నాయకులు బూర్ల శంకరయ్య,దాసరి ఆశన్న, సింగిరెడ్డి రామ్ రెడ్డి, దొగ్గలి రాజేశ్వర్,అల్చెట్టి నాగన్న,కొండూరి రవి, మొహమ్మద్ రఫీక్,ఎం.ఏ కయ్యూమ్,నిమ్మల ప్రభాకర్, అశోక్,అతిక్ ఉర్ రహమాన్,అంజద్ ఖాన్, అయాస్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు వేసవి సెలవులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ ప్రాజెక్టు మరియు ఎఐటియుసి యూనియన్ హర్షం వ్యక్తం చేశారు
మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సాయీశ్వరీ



అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు మే నెలంతా వేసవి సెలవులు కమీషనర్ క్రాంతీ వెస్లీ ప్రకటించిందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోయేషన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సాయీశ్వరీ తెలిపారు. హైదరా బాద్‌లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయంలో కమీషనర్ ఎ.క్రాంతి వెస్లీతో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అసోయేషన్ ఎఐటియుసి ఇతర సంఘాలతో జరిపిన చర్చలలో వేసవి కారణంగా తల్లులకు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలకు రావటానికి కష్టతరంగా ఉందని లబ్ధిదారులకు టేక్ హోంరేషన్ ఇచ్చి సెలవులు ప్రకటించాలని వినతి మేరకు కమీషనర్ సానుకూలంగా స్పందించి వేసవి సెలవులు మే నెలంతా ప్రకటించినందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్కకు కమీషనర్‌కు అధికారులకు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేన్ ఎఐటియుసి తరపున ధన్యవాదాలు తెలిపారు వేములవాడ ప్రాజెక్టు అధ్యక్షురాలు చొప్పరి అంజలి ప్రధాన కార్యదర్శి సావనపల్లి జ్యోతి ఎఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్.ఎం.ఎ.టి ఆధ్వర్యంలో ఘనంగా హెూమియో ఫెస్ట్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి :**
హెూమియో వైద్య పితామహుడు డా.శామ్యూల్ హనిమన్ 270 వ జయంతిని పురస్కరించుకొని , హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం.ఎ.టి ) హైదరాబాద్ వారు నిర్వహించిన ఒక్క రోజు ' హెూమియో ఫెస్ట్ 2K25 ' కార్యక్రమం బుధవారం రోజు ఖైరతాబాద్ లోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఆడిటోరియం లో ఘనంగా జరిగింది
హెూమియో ఫెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె.ఎన్.ఆర్.ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. పి.వి. నందకుమార్ రెడ్డి మరియు సి.బి.ఐ మాజీ ఉప సంచాలకులు శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ హాజరయి దీప ప్రజ్వలన చేసి డా.హానిమన్ మరియు డా.ఎన్.రామయ్య చిత్రపటాలకు నివాళులు అర్పించారు.హెూమియో వైద్య విద్యార్థుల్లో క్లినికల్ సామర్థ్యాలతో పాటు , సృజనాత్మక శక్తిని పోటీ తత్వాన్ని అలవాటు చెయ్యడమే ఈ హెూమియో ఫెస్ట్ ఉద్దేశం అని హెచ్. ఎం.ఎ.టి అధ్యక్షులు డా.కె.గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత హెూమియో వైద్యుడు , పూర్వ హెూమియో అదనపు సంచాలకులు డా.శివశంకర్ కూనపరెడ్డిని సన్మానించారు.
ప్రముఖ హెూమియో వైద్యుడు , పూర్వ హెూమియో అదనపు సంచాలకులు డా.జి.జనార్ధన్ రెడ్డి , గెస్చర్స్ ద్వారా హెూమియోపతిక్ రెమెడీస్ సెలెక్ట్ చేసే అంశం పై ప్రత్యేక ప్రసంగం చేయగా , అనంతరం ఇండోర్ నుండి వచ్చిన ప్రముఖ హెూమియో వైద్యుడు డా. వైభవ్ జైన్ ఆగ్రో హెూమియోపతి పై డా.ఎన్ రామయ్య స్మారక ఉపన్యాసం చేసారు.
ఈ హెూమియో ఫెస్ట్ లో సైంటిఫిక్ సెషన్స్ , పోస్టర్ ప్రెజెంటేషన్ , రీల్స్ , లైవ్ మెటీరియా మెడికా , స్లోగన్ లు మరియు క్విజ్ పోటీలకు తెలంగాణలోని అన్ని హెూమియో వైద్య కళాశాలల వైద్య విద్యార్థులు పాల్గొనగా , విజేతలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా హెచ్.ఎం.ఎ.టి తరపున ప్రతి హెూమియో కళాశాల నుండి బి.హెచ్.ఎం.యస్. ఫైనల్ ఇయర్ టాపర్ లకు డా.హనీమన్ అవార్డు అందజేసారు.
సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి పూర్వ కేంద్ర మంత్రి డా.సముద్రాల వేణుగోపాలా చారి మరియు ప్రముఖ సినీ దర్శకుడు , స్క్రీన్ ప్లే రైటర్ , మారుతి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఆయా హెూమియో వైద్య కళాశాలల ప్రిన్సిపాల్స్ గౌరవ అతిథులుగా హాజరయిన ఈ కార్యక్రమంలో, హెచ్.ఎం.ఎ.టి . ఉపాధ్యక్షులు డా.కె.యస్.గుప్త, డా. ఆనందరావు మెన్ని , డా.మధు వారణాశి , డా. మాణిక్ ప్రభు, కోశాధికారి డా.వేణుగోపాల్ గౌరి , ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా.ఆర్.గౌతమ్ , డా.చాముండేశ్వరి , డా.ఎన్.రామయ్య స్మారక ఉపన్యాసం స్పాన్సర్ డా.ఎన్. యస్.రఘురాం , సాంకేతిక సలహాదారుడు డా.సి.వి.స్వామి , డా.గణేష్ ఆచార్య ,డా.సతీష్ కృష్ణ ఎం.అన్నపూర్ణ ,డా.ఆర్. సాయి శృతి ల తోపాటు ఇతర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , వైద్య విద్యార్థులు , ఫ్యాకల్టీ , హెూమియో ప్రాక్టీషనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిల భారత బీసీ సేన బహుజనుల ముచ్చట్ల కార్యక్రమం నిర్వహణ




**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
ఈ యొక్క కార్యక్రమానికి దాదాపుగా 33 జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది అన్ని కులాల బహుజన నాయకులు పాల్గొనడం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు సినీ నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్ ప్రజా గాయకుడు గద్దర్ తనయుడు సూర్యం అన్న ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ ఎంపిటిసి రాములు యాదవ్, కటారి అంజయ్య యాదవ్, బహుజన నాయకులు అందెల కుమార్ యాదవ్ మొర్రి లింగం అంజయ్య యాదవ్ సుధాకర్ యాదవ్ బహుజన కళాకారుడు గణేష్ పాటల రచయిత అశోక్ అన్న బిసి ' ఎస్ సి . ఎస్టి మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అఖిలభారత బిసి సేన ఆధ్వర్యంలో బహుజనులు అందరూ ఏకమై బహుజన రాజ్యాధికారం సాధించడానికి ముందుకు కొనసాగుతామని ఈ బహుజన రాజ్యంలో కుల మతాలకు అతీతంగా అందరినీ సమానంగా చూస్తూ అన్ని కులాల నుండి నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం, గుర్తింపు లేని కొన్ని జాతి జాతులను సమాజంలో మేలు కొలుపుతాము, అఖిల భారత బీసీ సేన ఆధ్వర్యంలో బీసీల బహుజనుల రాజ్యాన్ని సాధిస్తామని పేర్కొనడం జరిగింది.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీచైతన్య పాఠశాల

**- వంద శాతం ఉత్తీర్ణలైన విద్యారులు**

**- వరుసగా విజయ దుందుబీ మోగించిన పాఠశాల**

**తాండూరు / ఏప్రిల్ 30 :**




పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. తాండూరు పట్టణంలోని ఆదర్శ నగర్ శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతి ఏడాది రికార్డ్ స్థాయిలో ఫలితాలు సాధిస్తున్నారు. ఈ సారి కూడా శ్రీ చైతన్య విద్యార్థులు 71 మంది పరీక్షలు రాయగా 71 మంది ఉత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుబి మోగించారు. ఎస్ నిహారిక గౌడ్ 600/578, కే అద్వైత రెడ్డి 600/ 568, అరికట్ల అక్షయ 600/ 566 ,రాట్కాల్ వైభవి 600/ 566 మార్కులు సాధించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల విద్యార్థులను శ్రీ చైతన్య సంస్థల చైర్మన్, డైరెక్టర్, పాఠశాల ప్రిన్సిపాల్ మదర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా బసవ జయంతి ఉత్సవాలు





**తాండూరు / ఏప్రిల్ 30 :**
కులమతాల భేదం లేకుండా సమైక్యంగా సమానత్వంగా జీవించాలని చాటిచెప్పిన వారు విశ్వకర్మ బసవేశ్వరుడు అని రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగా బలిజ సమాజ సభ్యులు, రెవెన్యూ అధికారులు అన్నారు. బుధవారం శ్రీ మహాత్మా బసవేశ్వర 892 జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు తాండూర్ తాసిల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలను రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగా బలిజ సమాజ సభ్యులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజ సభ్యులు మరియు రెవెన్యూ అధికారులు శ్రీ మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలలు వేసి జయంతి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మరియు రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం సభ్యులు మాట్లాడుతూ ప్రజలు మూఢ నమ్మకాలను పాటించవద్దని,అంకిత భావంతో చేసిన పనులు మంచి ఫలితాలను ఇస్తాయన్నారు. అలాంటి మార్గాన్ని చూపిన వ్యక్తి మహాత్మ బసవేశ్వరుడని కొనిఆడారు. కులమతాల భేదం లేకుండా సమైక్యంగా సమానత్వంగా జీవించాలని చెప్పిన మహాత్ముడు అని అన్నారు ఆయన చూపిన మార్గంలో ప్రతి మానవుడు ఆచరించి జీవించాలని అన్నారు. కార్యక్రమానికి ముందు పట్టణంలోని ఇంద్రాచౌక్లో గల బసవేశ్వర విగ్రహానికి రెవెన్యూ అధికారులతో పాటు సమాజం సభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో తాండూర్ తాసిల్దార్ తారా సింగ్ ,ఆర్ఐ గోపి నాయక్, పంచాయత్ రాజ్ ఈఈ రవీందర్ రెడ్డి , ఎంపీడీవో విశ్వప్రసాద్ గారు, ఏం ఈ ఓ వెంకటయ్య గౌడ్ , రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం జిల్లా అధ్యక్షులు ఉదయ శంకర్, జిల్లా కోశాధికారి శివకుమార్, తాండూర్ అధ్యక్షులు గాజుల వీరప్రసాద్ ,ఉపాధ్యక్షులు శివప్రసాద్ , ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ ,కోశాధికారి శేఖర్ ,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజం అభివృద్ధికి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు మహాత్మ బసవేశ్వరుడు

**కలెక్టర్ ప్రతీక్ జైన్**





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా బసవేశ్వర 892 జయంతి వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్స్ చౌదరి లతో కలిసి జిల్లా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూఢనమ్మకాల పైన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు బసవేశ్వరుడు అన్నారు. ప్రప్రథమ సంఘసంస్కర్త సమతవాది అని కలెక్టర్ అన్నారు.అణగారిన వారి వర్గాల పట్ల ఆశావాది నిరంతర మార్గదర్శకుడని, బసవేశ్వరుని యొక్క మార్గాన్ని ముందుకు సాగాలని,సమాజ అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ తెలిపారు. జయతి కార్యక్రమంలో డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డీఎస్ హెచ్ఓ సత్తార్, డిఎస్సీ డబ్ల్యూఓ మల్లేశం, డివైఎస్ఓ హన్మంతరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సుదీర్ఘ సేవలు అందించిన ఏఎస్ఐ హాషంకి ఘన వీడ్కోలు



**జిల్లా ఎస్పీ , కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
వికారాబాద్ ఉమెన్ పోలీస్ స్టేషన్ నందు అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ) గా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్న ఎండి హాషం కు ఈ రోజు జిల్లా పోలీస్ కార్యలయం లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్ ముఖ్య అతిథిగా హాజరై హాషం ను సన్మానించారు.ఎండి హాషం పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా ప్రస్థానం ప్రారంభించి, హెడ్ కానిస్టేబుల్ గా ఏఎస్ఐ గా పదోన్నతులు పొందారు. మొత్తం 41 సంవత్సరాల 7 నెలల సుదీర్ఘ కాలం పాటు ఆయన పోలీస్ శాఖకు నిబద్ధతతో విశేష సేవలందించారు.
జిల్లా ఎస్పీ, కె. నారాయణ రెడ్డి, మాట్లాడుతూ, హాషం సుదీర్ఘ సేవలను, అంకితభావాన్ని, క్రమశిక్షణను కొనియాడారు. 41 ఏళ్లకు పైగా ఎలాంటి రిమార్క్ లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహించడం ప్రశంసనీయమని, ఆయన సేవలు యువసిబ్బందికిస్ఫూర్తిదాయకమని అ న్నారు. పోలీస్ ఉద్యోగం ఎంతో సవాలుతో కూడుకున్న దని, కుటుంబ సభ్యుల సహకారం లేనిదే ఇంత సుదీర్ఘకాలం సమర్థవంతంగా పనిచేయడం సాధ్యం కాదని, వారి త్యాగాలనుకూడాగుర్తించాల్సినఅవసరంఉందని పేర్కొన్నారు.
ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ ఒక ముఖ్యమైన ఘట్టమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ చేస్తున్న శ్రీ హాషం గారికి అభినందనలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత ఆయన తన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ఆయనకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం జిల్లా ఎస్పీ , హాషం కు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి వీరేష్ , ఏఓ జోతిర్మనీ , ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శివ చంద్ర ,ఆర్ఐ లు,జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ , ఇతర పోలీస్ అధికారులు, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, హాషం కుటుంబ సభ్యులు పాల్గొని హాషం కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్



**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్30) :**
సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని, ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీ గారిని సంప్రదించగా.. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను (మొత్తం రూ.8,77,000/- ) వనస్థలిపురం లోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. గడ్డి అన్నారంకు చెందిన నందిరాజు రోజా 60000/- హయత్ నగర్ కు చెందిన పిడుగు భాగ్యమ్మ రూ .60000/-, ఎర్ర ఓంకార్ వాసుదేవ్ రూ. 51,500/-, మనసురాబాద్ కు చెందిన జి. గాయత్రి రూ.55000/-, కర్మన్ ఘాట్ కి చెందిన కొత్తపల్లి వత్సలకు రూ.60000/-, నాగోల్ జైపూరి కాలనీకి చెందిన రాచమల్ల శంకర్ కు రూ. 60000, చంపాపేట్ కి చెందిన మామిడి చంద్రయ్యకు రూ. 60000, హయత్ నగర్ డివిజన్ చెందింది సుధాకర్ కు రూ.16000, ఎల్బీనగర్ శ్రీరామ్నగర్ చెందిన శక్తి సజనకు రూ .60,000/- ఆంగోతు వెంకటేష్ 1,65,000/- మాధవరం రాధాబాయి రూ. 60,000/-, సూరమళ్ళ మధు రూ .60,000/- , సాయినోల నరసింహ రూ .44000/-, బొమ్మరబోయిన పావని %=o%. 60,000/- లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడ్డిన్నారం డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ , పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు , గణేష్ నాయక్, నాయకులు నోముల రవీందర్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, జాల వెంకటరెడ్డి, బాలకృష్ణ యాదవ్, పిడుగు సుభాష్, ఎస్కే మున్నా తదితరులు పాల్గొన్నారు.

## సమాజం అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు మహాత్మ బసవేశ్వరుడు





**తాండూరు / ఏప్రిల్ 30 :**
సమాజం అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు మహాత్మ బసవేశ్వరుడని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభ ప్రద్ పటేల్ అన్నారు. బుధవారం తాండూర్లో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో జరిగిన మహాత్మా బసవెశ్వర జయంతి లో పాలుగొని పూజ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాల పైన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు బసవేశ్వరుడు అన్నారు. అణగారిన వారి వర్గాల పట్ల ఆశావాది నిరంతర మార్గదర్శకుడని, బసవేశ్వరుని యొక్క మార్గాన్ని ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.

## కులగణనకు గ్రీన్ సిగ్నల్ - కేంద్రానికి హృదయపూర్వక ధన్యవాదాలు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**



భారతదేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా, ఇప్పుడు బిజెపి పార్టీ నిర్ణయం కులగణన జన గణన చేయడానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బిజెపి పార్టీ అధికార ప్రతినిధులకు అందరికీ ధన్యవాదాలు .
భేరి రామచందర్ యాదవ్
బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

## "రుచి టిఫిన్స్ ఆండ్ స్నాక్స్" ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్







**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ పరీక్ ప్లాజా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "రుచి టిఫిన్స్, ఆండ్ స్నాక్స్" టిఫిన్ సెంటర్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఫిన్ సెంటర్ యాజమానులు అప్పారావు, వెంకటేశ్వరావు, వెంకట్ రావు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, హరి గుప్త, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ నారాయణ విద్యాసంస్థల్లో పది ఫలితాలు సంబరాలు

**నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా.**



పదవతరగతి పరీక్షలు లో ఉత్తీర్ణత సాధించిన ఫలితాలు 590 మార్కులు సాధించిన నారాయణ విద్యా సంస్థ ప్రిన్సిపాల్ నల్ల మోతు హరిత తెలిపారు. కోదాడ పట్టణంలోని నారా యణ విద్యాసంస్థలు స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు పదవతరగతి ఫలితాలలో విజయ దుందుభి మోగిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ను ప్రశంసించారు.పలువురు ఉపాధ్యాయులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు...

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



నీలగిరి వార్త, సూర్యాపేట:-
నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అతి తక్కువ ఫీజుతో అందించాలని సూచించారు. అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్ నందు అందించే వైద్య సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం డాక్టర్ అనంతుల అనూష మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనుభజ్ఞులైన డాక్టర్లచే అత్యాధునిక వైద్య సౌకర్యాలతో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం హాస్పటల్ యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, హాస్పటల్ మేనేజ్మెంట్ డాక్టర్ అనంతుల అనూష, డాక్టర్ జీవన్, జితేందర్ రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో 568/600 సాధించిన వద్ది రెడ్డితపస్విని

### ఏడుగురు విద్యార్థినీలకు గాను ఐదు మంది 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థినీలు దేవరకొండ నియోజకవర్గం లో నేడు విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య , ప్రిన్సిపాల్ బండారు నిశ్చల మాట్లాడుతూ పదవ తరగతి మొదటి బ్యాచ్ లోనే ఏడు మంది విద్యార్థులకు గాను ఐదు మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు పట్టణంలో అత్యధిక మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థిని వద్ది రెడ్డి తపస్విని తండ్రి భాస్కర్ రెడ్డి 568/600 మార్కులు సాధించి పట్టణంలోనే అత్యధిక మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం మార్కుల విధానంలో ప్రభుత్వం జిపిఏ విధానాన్ని తొలగించి మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయుల అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## టీ.జీ.గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సంతాపం

### ట్రాఫిక్ కానిస్టేబుల్ రాంబాబు గౌడ్ కుటుంబానికి 57 వేలరూపాయల ఆర్థికసాయం అందజేసిన తెలంగాణ గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్ వెల్ఫేర్ అసోసియేషన్



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 30
మునగాల:కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లోలో విధులు నిర్వహిస్తూ,విధుల్లో భాగంగారోడ్డు ప్రమాదంలో చనిపోయినకుటుంబానికి 190 మందిసభ్యులు స్పందించివారి అందరి ఆర్థిక సహాయం 190%ఇ300=%57000/- రూపాయలు "క్రి శే "శ్రీ రాంబాబు గౌడ్, అకాల మరణం చెందినకుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢసానుభూతి తెలియజేస్తూ,టీ.జీ.గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయ,సహకారాలు అందించినారు.కార్యక్రమములో టీ.జీ.గౌడ్స్ యూనిఫామ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు, శ్రీవల్లపుదాసు శ్రీనివాస్ గౌడ్, మండవ అంజయ్యగౌడ్, గుండు అంజయ్యగౌడ్,కొండా రాంబాబు గౌడ్,కారింగులనాగయ్యగౌడ్,నారగాని కృష్ణగౌడ్, గుణగంటి సుధాకర్ గౌడ్, గుడుగుంట్ల రామకృష్ణగౌడ్, నారగాని అంజి గౌడ్,మునగాల మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సామాజికకార్యకర్త గంధం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి హై స్కూల్లో మార్కులు సాధించిన విద్యార్థులు

### ఎం. సందీప్ 545/600, వి. స్పందన 529/600 అభినందించిన శుభాకాంక్షలు తెలియజేసిన కరస్పాండెంట్, చైర్మన్, హెచ్ఎం , ఉపాధ్యాయులు



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని రవీంద్ర భారతి హై స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఎం. సందీప్ 545/600 సాధించగా మరొక విద్యార్థిని వి. స్పందన 529/600 తో పాటు పదిమంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించి మంచి ప్రతిభ ఘనపరిచినట్లు కరస్పాండెంట్ లెంకల లక్ష్మి, చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి, హెచ్ఎం కె .వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు 2024 25 సంవత్సరానికి గాను విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులను సాధించి అటు తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ తల్లిదండ్రుల కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిభ ఎవరి సొత్తు కాదని కష్టించి సాధన చేస్తే విజయాలు సాధించవచ్చు అని తెలిపారు.

## సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండవ శాంతి బాబు సంతాప సభ

### హాజరైన సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి
### తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మండవ శాంతి బాబు లేనిలోటు సిపిఎం పార్టీకి తీరనిలోటు
### సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 30
మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖకార్యదర్శి మండవ శాంతిబాబు సంతాప సభలో సిపిఎం పార్టీజిల్లాకార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, మండవ శాంతిబాబు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ, నివాళులర్పించారు. బుధవారం ఇటీవలఅకాల మరణం చెందిన సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి మండవ శాంతిబాబు, కు ఏర్పాటు చేసిన సంతాపసభ కొంపెల్లి లింగయ్య అధ్యక్షతన జరిగినది. ఈసంతాపసభలో సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పాల్గొని మాట్లాడుతూ, తన తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎర్ర జెండా పక్షాన ప్రజాసమస్యల పైన వాటిపరిష్కారం కొరకు పేదల పక్షపాతిగా నిరంతరం కృషి చేసేవాడని, సిపిఎం పార్టీ గ్రామ శాఖకార్యదర్శిగా పనిచేస్తూ చిన్న వయసులోనే ప్రజా మన్ననలు పొందిన వ్యక్తి అని కలకోవ గ్రామంలో ఎర్రజెండాను పూర్వ వైభవం తేవడానికి కృషి చేశారన్నారు మునగాల పరగణ ప్రాంతం నాటి తెలంగాణ సాయుధ రైతంగ పోరాట పోరాసత్వాన్నికీ వారసుడుగా పనిచేస్తున్న సమయములో అకాలమరణం చెందడం సిపిఎం పార్టీకి, వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు ఈ సందర్భంగా శాంతి బాబుకు విప్లవ జోహార్లరిపిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ, మండవ శాంతిబాబు మరణం సిపిఎం పార్టీకే తీరనిలోటుఅని వారిఆశయసాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి,షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం,బెల్లంకొండ సత్యనారాయణ, మండలకమిటీ సభ్యులు వెంకటాద్రి,వెంకట కోటమ్మ, స్టాలిన్ రెడ్డి,కృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న,సురభి వెంకటనారాయణ, సతీష్, సుందరయ్య, శేఖర్ రెడ్డి, నాగరాజు, లింగయ్య, ధర్మరాజు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినికి 568 /600 మార్కులు

### 100% ఉత్తీర్ణత సాధించిన గిరిజన బాలికల గురుకుల పాఠశాల
### అభినందించిన ఆర్ సి ఓ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినికి 568/600 దేరంగుల అంజన్ సాయి విద్యార్థిని మంచి మార్కులతో ఫస్ట్ క్లాస్ సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ .కళ్యాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరొక ఇద్దరు విద్యార్థులు అయిన ఎన్ తులసికి, 564/600, ఏ అనూష, 560/600 సాధించినట్లు ఆమె తెలిపారు. మరియు పాఠశాలలో పరీక్షలు రాసిన పూర్తిస్థాయి 100% ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినిలు మంచి మార్కులు సాధించడం పట్ల పాఠశాల పక్షాన కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినీల తల్లిదండ్రులను సైతం అభినందిస్తున్నామని ఎందుకు పాఠశాల ఉపాధ్యాయినీలకు ఉపాధ్యాయులకు నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల విజయభేరి

### కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఎన్ .వరుణ్ 565 మార్కులతో ప్రభంజనం
### 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాల
### అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. 2024 -25 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను విద్యార్థులు ఎన్. వరుణ్ ( 565), ఈ. కీర్తన (564) తహియా ముబాసిరా (562) జీ . స్ఫూర్తి (562) కె. యుతికా రెడ్డి (562) డి. సాహితీ(556) ఆర్. గోవిందు (548) మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారని తెలిపారు . వీరితో పాటు 500 కు పైగా 54 మంది విద్యార్థులు విజయం దుందుభి మోగించి 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి , , ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## న్యూ ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థుల విజయభేరి

### న్యూ ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థి తూములమున్ని మేఘన 560.మార్కులతో ప్రభంజనం
### 100% ఉత్తీర్ణత సాధించిన న్యూ ప్రజ్ఞ హైస్కూల్ మునగాల పాఠశాల
### అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి




మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 30
మునగాల:మండలకేంద్రంలో స్థానిక న్యూ ప్రజ్ఞ హైస్కూల్,విద్యార్థులు విజయభేరి మోగించారు. 2024 - 25 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక మునగాల న్యూ ప్రజ్ఞహైస్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను విద్యార్థులు తుముల మున్ని మేఘన, ( 560), గుండ్లపల్లి కీర్తి రెడ్డి (503) చెరుకూలి కరుణ శ్రీ (503) పందిరి వాగ్దేవి రెడ్డి, (500) మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారని తెలిపారు. వీరితో పరీక్షకు హాజరైన వారు 46మంది విద్యార్థులు విజయం దుందుభి మోగించి 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సబ్జెక్టులు బోధించిన ఉపాధ్యాయులను, మరియు విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హవా

### పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 98% ఫలితాలు
### విద్యార్థులను అభినందించిన మండల విద్యాధికారి వంటేపాక రఘు



నేరేడుగొమ్ము దేవరకొండ నీలగిరి వార్త
పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నేరేడు గొమ్ము మండలంలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని మండల విద్యాధికారి వంటేపాక రఘు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనీ 175 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 171 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని 98% శాతం ఉత్తీర్ణత నమోదయిందని మండల విద్యాధికారి రఘు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థి గొడుగు ప్రణవి 494/600 మార్కులు సాధించిందని వారితోపాటు ఆయా పాఠశాల విద్యార్థులు 450 మార్కులకు పైగా మంచి ఫలితాలు సాధించినట్లు ఆయన తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకొని పేద మధ్య తరగతి విద్యార్థులు అధిక మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరును తీసుకొచ్చారని ఆయన తెలిపారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ వారు రాబోవు రోజులలో మరింత ఉన్నత స్థాయి ఫలితాలను సాధించాలని విద్యార్థుల ఫలితాల్లో కృషిచేసిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

## పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన సాయి సిద్దార్థ

నీలగిరి వార్త, కొండమల్లెపల్లీ:



మార్చ్ 2025 నందు నిర్వహించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కొండమల్లేపల్లి లోని సాయి సిద్దార్థ పాఠశాల విద్యార్థులు డివిజన్ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినారు . అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని ఎస్కే రియా 570 పాఠశాల యాజమాన్యం వారు సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవహర్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సాయి సిద్దార్థ పాఠశాల అప్పటికీ, ఇప్పటికీ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుందని తెలియజేశారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించినందుకు గాను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థుల అందరికీ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ రావు ఉపాధ్యాయులు రాజు, రమేష్, ప్రసాద్, యాదగిరి, విజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో జయ స్కూల్ విద్యార్థుల విజయకేతనం



నీలగిరి వార్త, సూర్యాపేట:-
ఎస్ ఎస్ సి 2025 ఫలితాలలో జయ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు.
587 మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులు,
580 పైన 15 మంది విద్యార్థులు,
570 పైన 52 మంది విద్యార్థులు,
560 పైన 106 మంది విద్యార్థులు,
550 పైన 154 మంది విద్యార్థులు సాధించారని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్ లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు తెలిపారు. జయ స్కూల్ నుండి 580 పైన మార్కులు సాధించిన విద్యార్థులు వి. హాసిని 587, కె.శ్రేష్ట 587, యం. అనన్య 587, యం. శ్రీదేవి 587, కె. శరణ్య 586, లోకేష్ 585, సాయి చర్విత 584, శ్రీజ 584, చాణక్య 583, హర్షవర్ధని 583, రేవంత్ రెడ్డి 580, మన్విత 580, ప్రగతి 580, వేద 580 మార్కులు సాధించారు...ప్రతిభను కనపరచిన విద్యార్దిని విద్యార్దులకు, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, సహకారం అం దించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్ లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

## పది ఫలితాల్లో సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### 600కు 595 మార్కులు సాధించిన ఎస్.సాయిసృజన




నీలగిరి వార్త, సూర్యాపేట:-
బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమైన మార్కులను సాధించినట్లు జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఆర్.ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ టి.మురళీధర్ తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు సాధించిన మార్కుల వివరాలను వారు వెల్లడించారు. ఎస్. సాయి సృజన 600 మార్కులకు గాను 595 మార్కులను సాధించి జిల్లా స్థాయిలో మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. బి.ప్రణవి 588 మార్కులు, జి.శ్రీజ 583, పి.హర్షిత 581, వై.ప్రజ్ఞా రెడ్డి 579, ఎస్.సాయిగోకుల్ 577, వై.శిశిర 577, ఎస్ సుదీపారెడ్డి 577, బి.కశ్యప్ రామ్ 575, ఎం సాయి రిష్విక్ 573, జి నితీశా వర్ధిని 571 మార్కులను సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసిన అంబేద్కర్ యువజనసంఘం కలకోవ



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 30
మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో జరిగిన చిర్రా వీరబాబు,రమణ,ల కుమారుడు సిర్ర సంతోష్ కుమార్ %ఒ% మహిమ,ల వివాహకార్యక్రమానికి హాజరైన అంబేద్కర్ యువజనసంఘం ద్వారా నూతన వధూవరులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి వివాహ మహోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు, ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, స్వేరో మునగాల మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు చీర్ర గణేష్,మునగలేటి విగ్నేష్, చిర్రా వివేక్, వంశి, పాతకోట్ల గోవర్ధన్, ఉప్పరి వంశీ, భరత్, పేర్ల శ్రీరామ్, గద్దల ఋషి, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్ష ఫలితాల్లో మెరిసిన దేవునిపల్లి విద్యార్థినీల సిద్దు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణంలోని నాలుగో వార్డ్, దేవునిపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు నీల హనుమంతు కుమారుడు నీల సిద్దు విద్యారంగంలో ఘన విజయాన్ని సాధించాడు. బోధన్‌లోని ప్రజ్ఞా స్కూల్‌లో చదువుతున్న సిద్దు, ఈ రోజు విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600కు గాను 565 మార్కులు సాధించి తన ప్రతిభను చాటాడు. సిద్దు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "నా తల్లి, తండ్రులు చేసే కష్టాన్ని నేను దగ్గర నుండి చూశానని, వాళ్లను గర్వపడే స్థాయిలో నిలిపే విధంగా ఎదగాలన్న ఆశయంతో చదువులో నన్ను నేను నిరూపించుకున్నాననీ. మంచి ప్రభుత్వ ఉద్యోగం తెచ్చుకోవడమే నా లక్ష్యం" అని గర్వంగా తెలిపారు. ఇలాంటి విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలకు ప్రేరణగా నిలుస్తూ, తమ తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలంగా విజయపథాన్ని అందుకుంటున్నారు.

## శ్రీ భద్రకాళి భద్రేశ్వరల కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి రోజు ధ్వజారోహణం





వరంగల్ సిటీ నీలగిరి వార్త.

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో తేది: 29-04-2025 నుండి 10-05-2025 పది రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోరీత్సవాలకు నిన్న అంకురార్పణ జరుగగా ఈ రోజు అనగా దివి: 30-04-2025 బుధవారం మొదటి రోజు కార్యక్రమాలలో భాగంగా ధ్వజారోహణం జరిగింది. ధ్వజారోహణానికి ముందుగా చతుస్థానార్చన నిర్వహించిన అనంతరం భేరీపూజ జరిపి భేరీ తాడనం దేవతాహ్వానం ఆలయ అర్చకులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారిని పర్వతరాజకుమారి (మహేశ్వరి)గా అలంకరించి వృషభ వాహనం మీద, సాయంకాలం అమ్మవారిని మృగవాహినిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. నాలుగు పాదాలు కలిగిన వృషభాన్ని ధర్మస్వరూపంగా శాస్త్రాలు అభివర్ణించాయి. అట్టి వృషభ వాహనంపై పర్వతరాజకుమారిగా సేవింపబడుచున్న అమ్మవారిని దర్శించడం వల్ల ధర్మశ్రద్ధ కలుగుతుంది. వృషభ వాహనంపై మరియు మృగవాహనంపై సేవింపబడుచున్న అమ్మవారి దర్శనం వల్ల సాధకుడికి చంచలత్వం పోయి స్థిరమైన బుద్ధికలిగి సాధన సక్రమంగా కొనసాగుతుంది. మరియు కన్యలకు వివాహమై మంచి భర్త దొరుకుతాడని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు కార్యక్రమాలకు తెలంగాణా ముదిరాజ్ మహాసభ వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ రోజు కార్యక్రమాలలో తెలంగాణా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా|| బండా ప్రకాష్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పల్లె అశోక్, డా|| కృష్ణ, పర్ణిక, వరంగల్ మహానగర అధ్యక్షులు శ్రీ బయ్యస్వామి , ప్రధాన కార్యదర్శి పులిరజనీకాంత్ హనుమకొండ అధ్యక్షులు బండి సారంగపాణి, వరంగల్ అధ్యక్షులు పొన్నం మొగిలి, ముదిరాజ్ నాయకులు పిట్టల సత్యనారాయణ, చొప్పరి సోమయ్య, కార్పోరేటర్ చింతాకుల అనిల్, చింతాకుల సునీల్, రాజమొగిలి, సంపత్, ఉమేష్, మధు, కుమారస్వామి, మాజీ జెడ్.పి.టి.సి శ్రీమతి పిట్టల శ్రీలత , మాధవి, స్వాతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు. రేపు దివి: 01-05-2025 గురువారం రోజున ఉదయం మకరవాహన సేవ, సాయంకాలం చంద్రప్రభ వాహన సేవలు జరిపిన పిమ్మట అమ్మవారి ఎదుర్కోలు. ఈ రోజు అక్షయ తృతీయ కూడా కావడంతో దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి నుండి తెలంగాణా రాష్ట్ర పద్మశాలి పురోహిత సంఘం అధ్యక్షులు శ్రీ రుద్ర పాండురంగ శాస్త్రి, శ్రీ రుద్ర శ్రీశైలం, శ్రీ చెన్న కేశవులు అమ్మవారి కళ్యాణం నిమిత్తం ప్రత్యేకంగా నేచిన పట్టు చీరను అమ్మవారికి సమర్పించారు.

02-05-2025 శుక్రవారం రోజున సాయంకాలం జరుపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణమునందు పాల్గొనగోరు (పాల్గొనదలచిన) భక్తులు రూ|| 516/- లు దేవస్థానము నందు చెల్లించి రశీదు పొందగలరు. కళ్యాణములో పాల్గొన్న భక్తులకు శేషవస్త్రములు, ప్రసాదములు అందజేయబడును.

## కాజీపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి



కాజీపేట నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట డివిజన్ పరిధిలోని కాజీపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంటకాజీపేట్ ఏసీపీ తిరుమల్, ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్. ఐ.లు నవీన్, శివకృష్ణ, లవణ్ కుమార్ పాల్గోన్నారు.

## భూ భారతి చట్టం సదస్సులు విజయవంతం

### జిల్లా పాలనాధికారి రాజర్షి షా....





ఆదిలాబాద్(బేల) ప్రతినిధి నీలగిరి వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025 అవగాహన సదస్సులు జిల్లాలోని 21 మండలాల్లో విజయవంతంగా కొనసాగింది. బుధవారం చివరి రోజూ బేల, జైనథ్ మండలాల్లో కేంద్రంలో మధ్యాహ్నం నిర్వహించినా భూభారతి కార్యక్రమం విజయవంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సదస్స సభ్యులు పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి జ్యోతి ప్రజ్వలన గావించి, జయ జయ హే గీతం తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 ఏప్రిల్ 14 న ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టం పై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రైతులకు మేలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం భూదార్ చట్టాన్ని రూపొందించిందని ధరణి, భూ భారతికి మధ్య ఉన్న వ్యత్యాసాలను కలెక్టర్ వివరించారు. గతంలో ఏ చిన్నపొరపాటు దొర్లిన సవరించే అవకాశం లేదన్నారు. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు దూరం కానున్నాయని పేర్కొన్నారు. ఏదైనా భూమి రిజిస్ట్రేషన్ చేసినప్పుడు హద్దులతో కూడిన పట్టా పాసుబుక్ తో పాటు ఇస్తారని, తద్వారా హెచ్చుతగ్గుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. అతి త్వరలో పెండింగ్ లేదా సాదా బైనమా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని, తప్పుల సవరణకు ఫిర్యాదు అందిన వెంటనే స్థానిక తహశీల్దార్ 30 రోజుల విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. జూన్ 2 అనంతరం అన్ని మండలాల్లో భూ భారతిని అమలు చేస్తామని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, భూ భారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. చట్టాల పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ధరణితో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అన్ని సమస్యలకు ఈ కొత్త చట్టంలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. మనిషి జీవితంలో అత్యంత అతి ముఖ్యమైనది భూమి అని అన్నారు. అనంతరం జైనథ్ మండల కేంద్రంలో చివరి సదస్సును నిర్వహించి రైతుల సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తూ, భూ దార్ ద్వారా ఆదార్ కార్డ్ లాగే భూ దార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత 14 రోజుల పాటు నిర్వహించిన భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, ఏఎంసి చైర్మన్, తహసిల్దార్ , మార్కెట్ ఛైర్మెన్ అశోక్ రెడ్డి, టెంపుల్ ఛైర్మెన్ రూపేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజా ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## చలో కరీంనగర్ ఉత్తర తెలంగాణ ఉద్యమకారుల టీయుఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ 4 మే2025 ఆదివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు కరీంనగర్లో తారక్ హెూటల్ బస్టాండ్ పక్కన జరుగు ఉత్తర తెలంగాణ ఉద్యమకారుల టుయుఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశమునకు కరీంనగర్ పెద్దపెల్లి రాజన్న సిరిసిల్ల జగిత్యాల నిజామాబాద్ నిర్మల్ మంచిర్యాల ఆసిఫాబాద్ ఆదిలాబాద్ జిల్లాలోని ఉద్యమకారులు ఉద్యమ కళాకారులు కవులు రచయితలు సాహితీవేతలు వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు మండలాల అధ్యక్షులు కన్వీనర్లు మహిళా కళాబృందాల అధ్యక్షురాలు మహిళా కళాకారిణిలు ఉద్యమా నాయకులు గాయకురాళ్లకు ఇదే మా ఆహ్వానంగా భావించి పాల్గొనవలసిందిగా తెలియజేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయుటకు వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు మండలాల అధ్యక్షులు ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతలు తీసుకొని అందరూ పాల్గొనుటకు కృషి చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య ఉద్యమ కళాకారుల న్యాయ సలహాదారు నేరెళ్ల తిరుమల గౌడ్ ఉద్యమ కళాకారుల రాజన్న జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్ ప్రధాన కార్యదర్శి మనవాడ లక్ష్మీ నారాయణ నృత్య కళానికేతన్ ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్ ఉద్యమ కళాకారుల విభాగం వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



కాజీపేట నీలగిరి వార్త.

పోలీసుల గౌరవ మర్యాదలు పెంపోందించే విధంగా నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తొలిసారి మడికొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటు సిసి కెమెరాల కంట్రోల్ రూంలోని సిసి కెమెరాల పనితీరు, స్టేషన్‌లోని వివిధ రికార్డు గదులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, స్టేషన్ పనితీరుతో పాటు ,స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదల్కెన వివరాలను ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ ను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీ పనిచేయాలని, ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో హన్మకొండ హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గం వుండటం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తూ చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట కాజీపేట ఏసిపి తిరుమల్, ఎస్. ఐ రాజ్ కుమార్ పాల్గోన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

### పేదల కాలనీలో కనీస సదుపాయాలు కల్పనకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతికి వినతి



నర్సంపేట నీలగిరి వార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో పేదలను నివసించే కాలనీలకు ప్రత్యేక నిధులు కేటాయించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈరోజు ఎం సి పి ఐ (యు) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి మెమోరాండం సమర్పించారు ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చెంది జనాభాపరంగా విపరీతంగా పెరుగుతున్నదని అదే స్థాయిలో కనీస వసతులు లేవని అందులో ముఖ్యంగా పేదల నివసించే కారల్ మార్క్స్ కాలనీ జ్యోతి బస్ నగర్ తదితర ఏరియాల్లో అంతర్గత రోడ్లు డ్రైనేజీ కాలువలు మంచినీటి నల్లాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పేదల కాలనీలో ఈ ప్రభుత్వంలోనైనా మెరుగుపడతాయని ఆశపడితే ఇంతవరకు కనీస దృష్టి పెట్టకపోవడం ఆందోళనకరమని అలాగే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో సైతం పారదర్శకత లోపించిందని అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా ప్రక్రియ చేపట్టారని ఇది సరైన చర్య కాదని ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ప్రాధాన్యత క్రమంలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పట్టణ నాయకులు ముప్పారపు రాజేందర్ బైరబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన ప్రమోద్ రెడ్డి



ఆదిలాబాద్ (బేల)ప్రతినిధి నీలగిరి వార్త :

ఆరు ఏళ్లుగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గా పని చేసిన కళ్లెం ప్రమోద్ రెడ్డి బుధవారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం అధ్యక్ష పదవికి రాజీనామా చేసిను బి ఆర్ఎస్ పార్టీలోనే ఉండి పార్టీ క్రియాశీల పాత్ర పోషించి కార్యకర్తగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పదవికి రా జీనామా చేయడంలో ఎవరి నుంచి నాకు ఒత్తిడి లేదని నేను పార్టీకి సమయం కేటాయించ లేకపోవడం వల్ల నేను బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానట్లు పేర్కొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

వివిధ పలు వివాహది శుభాకార్యలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్.

## తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గా నార్ల వేణు ఎన్నిక

### రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఉత్తర్వులు.



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గా నార్ల వేణు ను నియమిస్తూ తేది. 30.04.2025 రోజున రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచూ యం జీ యం హాస్పిటల్‌లో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ గా పని చేస్తున్న నార్ల వేణు గత 35సంవత్సరాలు గా ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కారం కొరకు అవిశ్రాంతముగా కృషి చేసి నారని, అతడి సేవలను గుర్తించి వరంగల్ జిల్లా అధ్యక్షులు గా బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## శాంతినికేతన్ స్కూల్ టాపర్ రసజ్ఞ





వరంగల్ సిటీ నీలగిరి వార్త :.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం విడుదలైన ఎస్.ఎస్.సి ఫలితాల్లో వరంగల్ నగరంలోని శాంతినికేతన్ పాఠశాల విద్యార్థిని దివ్వెల రసజ్ఞ 574 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది. పాఠశాల నుంచి మొత్తం 25 మంది పరీక్షలకు హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణులయ్యారని, 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి రసజ్ఞ స్కూల్ టాపర్ గా విజయ బావుటా ఎగురవేసిందని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాముల వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా టాపర్ గా నిలిచిన దివ్వెల రసజ్ఞను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## తెలంగాణ ప్రభుత్వ ఉచిత ఆరోగ్య శిబిరం ప్రకటన



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

21 డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ పూరా[illegible]న్ . ఆధ్వర్యంలో నిర్మాణ రంగ కార్మికుల కోసం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతోంది.

స్థలం: తిలక్ రోడ్ 21 డివిజన్ కార్పొరేటర్ ఆఫీసు 01 మే 2025

సమయం: ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 5 గంటల వరకు

ఈ ఆరోగ్య శిబిరంలో లేబర్ కార్డు కలిగిన నిర్మాణ రంగ కార్మికులకు ఉచితంగా సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయి.

ఈ కార్యక్రమాన్ని తెలంగాణ భవన మరియు నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి తెలంగాణ కార్మిక శాఖ ప్రారంభిస్తున్నాయి.

ప్రత్యేకతలు: 50కి పైగా ఆరోగ్య పరీక్షలు,దీర్ఘకాలిక వ్యాధులను ముందుగానే గుర్తింపు ఆరోగ్యానికి పూర్తి చికిత్స సహాయపడే అవకాశాలు పని సామర్థ్యం పెరగడం ఆరోగ్యవంతమైన జీవితం మీతో తీసుకురావాల్సిన పత్రాలు: ఆధార్ కార్డు,లేబర్ కార్డు